సింగరేణిలో ఎన్నికలకు సత్తుపల్లి రెడీ

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 26: సింగరేణి ఎన్నికలకు సత్తుపల్లి సింగరేణి ప్రాంతంలోని కార్యాలయాలు సిద్ధమయ్యాయి. సత్తుపల్లి ప్రాంతంలో మూడు బొగ్గుగనులు, మూడు ఉపరితల గనులకు మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 990 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణి ఎన్నికలకు సంబంధించి మొత్తం 13 కార్మిక సంఘాలు పోటీలో ఉన్నాయి. ప్రధానంగా ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, హెచ్ ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ పోటీలో ఉన్నాయి. విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులను పోలింగ్ అధికారులు, సిబ్బందిగా నియమించారు. ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరగనున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద సత్తుపల్లి ఏసీపీ రామానుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి టౌన్ సీఐ మోహనబాబు, రూరల్ సీఐ హనూక్‌లు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. సత్తుపల్లి ప్రాంతంలోని జేవీఆర్ ఓసీలో 613 ఓట్లు ఉండగా, కిష్టారం ఓసీలో 137, సమంత సీహెచ్‌పీలో 240 ఓట్లు ఉన్నాయి. పోలింగ్ పూర్తయిన అనంతరం సాయంత్రం 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుందని సత్తుపల్లి జేవీఆర్ ఓసీ అధికారి వెంకటాచారి తెలిపారు.

సిద్ధంగా ఉన్న పోలింగ్ కేంద్రం

గుర్తుల నమూనాను పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సిబ్బంది

రెండు రోజులు సీసీఐలో పత్తి కొనుగోలు నిలిపివేత

కారేపల్లి, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కోటెక్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు పత్తి కొనుగోలును నిలిపివేస్తున్నట్లు ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి నరేశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు అధికంగా వచ్చి పత్తిని అమ్మడంతో నిల్వలకు స్థలం ఖాళీ లేకపోవడంతో తాత్కాలికంగా కొనుగోలును ఆపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29 నుంచి తిరిగి యధావిధిగా కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు.

దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు

కల్లూరు, డిసెంబర్ 26: స్థానిక షిర్డీ సాయి ధ్యానమందిరంలో దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. తెల్లవారుజామునుంచి షిర్డీ సాయి, దత్తాత్రేయునికి భక్తులు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి యలమంచిలి మధుసూదనశర్మ ఆధ్వర్యంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 మంది దంపతులతో దత్తాత్రేయునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం డీఏవో నరేశ్ ఆధ్వర్యంలో రోగులకు కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి మందులు, ఐడ్రాప్స్ అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్కినేని నీరజ, కాంగ్రెస్ నాయకులు భక్తులు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఐతగాని రాజేశ్వరి**, W/o : **గుండు శ్రీకాంత్**, S/o. ఐతగాని సైదులు, వయస్సు : 22 సం॥లు, **వృత్తి** : వ్యాపారము, **నివాసం** : ఇ.నెం. 2-108/10, జీళ్ళచెరువు గ్రామము, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్నుల రిజిస్ట్రార్ మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కూసుమంచి రెవిన్యూ మండలము, జీళ్ళచెరువు గ్రామ పంచాయితీ పరిధిలోని, జీళ్ళచెరువు రెవిన్యూ గ్రామము నందు గల A.C.Sheet Roof House గృహము, ఖాళీ స్థలయుక్తముగా గ్రామకంఠ పరిధిలో గల గ్రామ పంచాయితీ H.No. 2-108/10నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణము : 122-22 చ॥గ॥ = 102-19 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము : A.C.Sheet Roof House : 275-0 Sq.Fts, & A.C.Sheet Roof Toilet : 37-50 Sq.Feets., మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం. 4688/2023** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : వి.సుజాత గారి గృహము, **దక్షిణం** : లచ్చమ్మ గారి ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మన్నెం రేణుక**, W/o : **అంకరాజు**, **వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 4-59, శ్రీరాంనగర్, కొత్తూరు, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం నగర మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని, గుదిమళ్ళ రెవిన్యూ సర్వే నెం. 335/అ మరియు 335/ఉ మిం.లే., ప్లాటు నెం. 202, ఖాళీ స్థల విస్తీర్ణము : 220-00 చ॥గ॥ = 183-94 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 7616/2019** గల విక్రయాస్తికి సరిహద్దులు : **తూర్పు:** 30'-0'' వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **పడమర** : 25'-0'' వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 203, **దక్షిణం** : ప్లాటు నెం. 201

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

మామిళ్లగూడెం, డిసెంబర్ 26: రాష్ట్రంలో ఆటో కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని వివిధ ఆటో అడ్డాల్లో మంగళవారం ఆటో కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తెలంగాణలో 12 లక్షల ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని, ప్రతి ఆటో కార్మికుడి కుటుంబానికి నెలకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, టీఏటీయూ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ మాట్లాడుతూ.. ఆటో కార్మికులు ఫైనాన్స్‌లో తీసుకున్న ఆటోల రుణాలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌టీయూ నాయకులు ఎండీ వై పాషా, ఉమామహేశ్వరరావు, దుర్గాప్రసాద్ గుప్తా, ఎస్‌కే జానీమియా, మైసా ఆంజనేయులు, సలీం, లక్ష్మీనారాయణ, గుంటీ శ్రీను, కుక్కల రామకృష్ణ, ముల్లర్, జానీ, అబ్దుల్, సలీం, వంకాయల గోపి, సాయిబాబా, పాషా, మస్తాన్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌టీయూ నాయకులు

'పాలెం' గ్రామసభల షెడ్యూల్ ఖరారు..

మూడు బృందాలుగా గ్రామాల్లో సభల నిర్వహణ

రఘునాథపాలెం, డిసెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గురువారం నుంచి 'ప్రజా పాలన' పేరుతో గ్రామసభలు జరుగనున్నాయి. రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో రామకృష్ణలు ప్రత్యేకాధికారులుగా ఉండి మూడు బృందాలతో గ్రామసభలను నిర్వహించనున్నారు. ఈ నెల 28న బావోజీతండా, పరికలబోడుతండా, బద్యాతండా, చెరువుకొమ్ముతండా, కేవీ బంజర, మంగ్యాతండాల్లో గ్రామసభలు జరుగనున్నాయి. 29న మల్లేపల్లి, జీకే బంజర, దొనబండ, కొర్లబోడుతండా, పడమటితండా, దారేడు గ్రామాల్లో, 30న కోటపాడు, కోయచలక, ఈర్లపూడి, హర్యాతండా, కామంచికల్, పువ్వాడనగర్ గ్రామ పంచాయతీల్లో, జనవరి 2న గణేశ్వరం, చింతగుర్తి, పాపటపల్లి, చిమ్మపూడి, వీ వెంకటాయపాలెం గ్రామాల్లో, జనవరి 3న పుఠానీతండా, బూడిదంపాడు, మంచుకొండ, లచ్చిరాంతండా, వీఆర్ బంజర, మూలగూడెం గ్రామాల్లో, 4న రాములుతండా, రేగులచలక, పంగిడి, ఎన్‌వీ బంజర గ్రామాల్లో, 5న సూర్యాతండా, జింకలతండా, రాంక్యాతండా, శివాయిగూడెం గ్రామాల్లో, 6న రఘునాథపాలెం, వేపకుంట్ల, రజబ్ అలీనగర్ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించనున్నారు.

మహిళా న్యాయవాది మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

న్యాయవాది స్వప్న (ఫైల్)

ఖమ్మం లీగల్, డిసెంబర్ 26: ఖమ్మం నగరానికి చెందిన మహిళా న్యాయవాది కే.స్వప్న (35) ఆకస్మిక మృతి పట్ల బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం బార్ అసోసియేషన్‌లో పేరును నమోదు చేసుకొని న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన స్వప్న.. అనతికాలంలోనే అందరి మన్ననలనూ పొందిందని గుర్తు చేశారు. కాగా, ఆమె మృతికి సంతాప సూచికంగా న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులకు హాజరుకాలేదు. ఆమె మృతిపై కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ బాధ్యులు మాదిరాజు లక్ష్మీ నారాయణ, బసవయ్య, రాఘవ పాల్గొన్నారు.

మహిళా న్యాయవాది మృతిపై కేసు నమోదు

రఘునాథపాలెం, డిసెంబర్ 26: అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళా లాయర్ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. దీనిపై మృతురాలి తల్లి సార్లమ్మ ఫిర్యాదు మేరకు ఖానాపురం హవేలీ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ శ్రీహరి కథనం ప్రకారం.. ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న కే.స్వప్న ఖమ్మంలో జూనియర్ లాయర్‌గా పనిచేస్తున్నది. కాగా, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. జీవితంపై విరక్తితో ఈ నెల 23న తాను ఉండే అపార్ట్‌మెంట్‌లో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కాగా, కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది.

ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 26: ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెంలో మంగళవారం జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రమైన తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్లో షాపింగ్ కాంప్లెక్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు కొలిచలం స్వామి, వెంకటేశ్, వెంకన్న, నాగేశ్వరావు, ఉప్పలయ్య, రాములు పాల్గొన్నారు.

కృష్ణుడి గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 26: మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కృష్ణుడు గుడికి నన్నేసాహెబ్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు షేక్ ఖలీల్, ఖాదర్ వరంగల్ క్రాస్ రోడ్డులోని ట్రస్టు కార్యాలయంలో గుడి నిర్మాణ కమిటీ యాదవ సభ్యులకు మంగళవారం రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, గుడి నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 26: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన కొట్టె గణేశ్ (19) ఖమ్మం నగరంలో పెయింటింగ్ పని చేస్తుంటాడు. సోమవారం రాత్రి అదే గ్రామానికి చెందిన పుల్లూరు నగేశతో కలిసి ద్విచక్ర వాహంపై ఖమ్మం బయలుదేరారు. బైపాస్ రోడ్ కరుణగిరి వద్దకు రాగానే వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో గణేశ్‌కు తల, తొడపై తీవ్రగాయాలపాలైన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి కొట్టె ఉపేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రవికి నివాళి

కల్లూరు, డిసెంబర్ 26: కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేసిన దాసరి రవి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కల్లూరు టీఎన్‌జీవో యూనిట్ సభ్యులు, నాయకులు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి రవి భౌతికకాయానికి సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు.

రామకృష్ణను పరామర్శించిన తుమ్మల యుగంధర్

పెనుబల్లి, డిసెంబర్ 26: ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ మంగళవారం లంకపల్లిలో రామకృష్ణను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-314383-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వేముల సుమంత్**, S/o : **నవీన్‌కుమార్** వయస్సు : 21సం॥లు, **వృత్తి** :విద్యార్థి, **నివాసం** : ఇ.నెం. 6-113, పెద్దిరెడ్డిగూడెం, అన్నపురెడ్డిపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, సత్తుపల్లి సబ్‌రిజిష్ట్రారు వారి ఇలాకా, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి మున్సిపాలిటి, సత్తుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా ఏ వార్డులు, బ్లాకులతో సంబంధం లేకుండా ఇంటీరియర్‌గా వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం.109 మింజుమలే 736 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. 4543/2020** మరియు అందులో ఉన్న బోరు మోటారు, కరెంట్ సర్వీసు కనెక్షన్ యుక్తముగా ఉన్న ఆస్తికి హద్దులు : **తూర్పు:** బోయినపల్లి ఉమారాణి గారి స్థలము, **దక్షిణము** : బోయినపల్లి ఉమారాణి గారి స్థలము, **పడమర:** సత్తుపల్లి నుండి సిద్దారం పోవు ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం** : దేశిరెడ్డి రంగారెడ్డి మరియు వగైరా స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

మంత్రి తుమ్మలకు యాదవ మహాసభ నేతల సన్మానం

రఘునాథపాలెం, డిసెంబర్ 26: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అఖిల భారత యాదవ మహాసభ జిల్లా బాధ్యులు సన్మానించారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, కాంగ్రెస్ నాయకుడు బొమ్మిడి శ్రీనివాస్ మంగళవారం మంత్రిని శాలువాతో సత్కరించారు. బొమ్మిడి శ్రీనివాస్ స్వయంగా తయారు చేసిన చిత్రకళాఖండాన్ని మంత్రికి బహుమతిగా అందజేశారు. సంఘం నాయకులు వీరవరప్రసాద్, పుచ్చకాయల వీరభద్రం, దుబాకుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, చేతుల నాగేశ్వరరావు, గంగరాజు, పొదిల పెద్ద పాపారావు, సత్తి వెంకన్న, పొదిల భిక్షం, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న యాదవ సంఘం బాధ్యులు

దుప్పట్లు పంపిణీ..

వైరాటౌన్, డిసెంబర్ 26 : మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా జనజీవనానికి అనుకూలంగా వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని లయన్స్‌క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రగ్గుల పంపిణీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు లగడపాటి ప్రభాకర్, జల్లా దశరథ్, పుట్టా వెంకన్న, అబ్బూరి రమేశ్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, మాదినేని సునీత, మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, కట్ల సురేశ్, చెరుకూరి శ్రీనివాసరావు, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు...

కల్లూరు, డిసెంబర్ 26: కల్లూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దారా సురేశ్ ఆధ్వర్యంలో మంగళవారం లంక అప్పలనాయుడు గోల్డ్‌షాపు వద్ద డిస్ట్రిక్ట్ జీఎస్‌టీ కోఆర్డినేటర్ దశరథ్ హమాలీ కార్మికులకు అందించిన దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్, సభ్యులు పాల్గొన్నారు.

అనాథలకు...

పెనుబల్లి, డిసెంబర్ 26: వీఎం బంజర అభయ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అభయాంజనేయస్వామి ఆలయం ఎదుట అనాథలకు క్లబ్ నిర్వాహకులు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రైస్తవ మహిళలకు చీరెల పంపిణీ

కారేపల్లి, డిసెంబర్ 26 : తొడిదలగూడెం గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచ్ బానోత్ కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. చర్చి పాస్టర్, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పురుగుమందు పిచికారీ చేస్తూ రైతు మృతి

సత్తుపల్లిరూరల్, డిసెంబర్ 26: పొలంలో పురుగుమందు పిచికారీ చేస్తూ ప్రమాదవశాత్తు రైతు మృతిచెందిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేజర్ల గ్రామానికి చెందిన చింతల పుల్లారెడ్డి (53) తన పొలంలో ఈ నెల 23న పురుగుమందు పిచికారీ చేస్తుండగా వాసనకు అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పుల్లారెడ్డిని సత్తుపల్లిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా మంగళవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి సోదరుడు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ.. వ్యక్తి దుర్మరణం

కొణిజర్ల, డిసెంబర్ 26: ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీకొనడంతో వాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన కొణిజర్లలో మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికుల కథనంప్రకారం.. ఖమ్మం నుంచి తల్లాడ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వద్ద లభించిన డ్రైవింగ్ లైసెన్స్ వివరాల ప్రకారం అతడిని తల్లాడ ప్రాంతానికి చెందిన మునగలపాటి విజయకుమార్ (38)గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

వైరాటౌన్, డిసెంబర్ 26 : వైరాలోని అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మిట్టపల్లి ఫంక్షన్ హాల్‌లో వైరా మండలం, వైరా మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ పాల్గొంటారని బాధ్యులంతా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

నేడు జమలాపురం ఆలయ హుండీ లెక్కింపు

ఎర్రుపాలెం, డిసెంబర్ 26: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు ఆలయ హుండీ లెక్కిస్తామని ఆలయ ఈవో జగన్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెట్టాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 26: పట్టణంలోని మెట్టాఅంజనేయస్వామి ఆలయంలో ఇడుపులపాటి వెంకట శివప్రసాద్, అనసూయ దంపతులు మంగళవారం అన్నదానం నిర్వహించారు. తొలుత వారు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

వేంసూరు, డిసెంబర్ 26: మండలంలోని మర్లపాడు గ్రామంలోని షిర్డీసాయి ఆలయ 27వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కా